క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలని నిరసన



మాట్లాడుతున్న సీఐటీయూ నేత ఉమామహేశ్వరరావు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో 104 అంబులెన్స్ ఉద్యోగుల సంఘం సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ నేత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 8 నుంచి 14వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఉద్యోగులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలని, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. సంఘం నాయకులు సునీల్, సూర్యనారాయణ, అప్పలరాజు, రామ్మూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంబాబు దొర

గంగవరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న కలుముల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నీ రెండో రోజు విజేతగా పిడతమామిడి జట్టు నిలిచింది. ఆదివారం పాతగంగవరం- పిడతమామిడి జట్లు పోటీ పడగా పిడతమామిడి జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన పిడతమామిడి జట్టుకి చెందిన నాగేశ్వరరావుకి మెడల్, జ్ఞాపికను వైఎస్సార్ సీపీ నాయకులు దిండి బాబి, పరదా రాంబాబుదొర, టోర్నీ నిర్వాహకులు కళ్యాణ్, మస్తాన్ తదితరులు బహూకరించారు.


రహదారి నిర్మాణానికి చర్యలు



తముటులో గెడ్డ దాటి వెళ్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ అప్పారావు

అనంతగిరి: పినకోట పంచాయతీ తముటు గ్రామానికి రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని, ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. తముటు గ్రామంలోని పర్యటించి, ఎంపీపీ శెట్టి నీలవేణి, గిరిజనులు సమస్యలను తెలుసుకుని, రహదారితో గ్రామ సమీపంలోని గెడ్డ వద్ద వంతెన నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ మృతికి సంతాపం



కట్టం రాజమ్మ (ఫైల్)

కూనవరం: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్టం రాజమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. రాజమ్మ మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

'మోడల్'లో ప్రవేశానికి దరఖాస్తులు

నర్సీపట్నం: వేములపూడి ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సంధ్యారాణి తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశానికి అర్హత కలిగిన విద్యార్థులు ఈ నెల 25వ తేదీ లోపు htt pr://a pm-r.a p,go-v.i n/a pmr వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. జూన్ 11వ తేదీన రాత పరీక్ష ఉంటుందన్నారు. ఆన్‌లైన్ అప్లికేషన్లు పాఠశాలల్లో అందజేయాలని సూచించారు.

మన్యం వీరునికి ఘన నివాళి

- వాడవాడలా అల్లూరి వందో వర్ధంతి
- గ్రామాల్లో సేవా కార్యక్రమాలు
- తరలివచ్చిన గిరిజనం



ముంచంగిపుట్టులో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



పాడేరు ఐటీడీఏలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏపీవో ప్రభాకరరావు,ఏవో హేమలత



అరకులోయలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్మికులు తదితరులు



పాడేరులో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రత్నకుమారి, సర్పంచ్‌లు, నాయకులు



అడ్డతీగలలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు



బోడులూరు రోడ్డులో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జడ్డంగిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రామకృష్ణ, జ్యోతి తదితరులు



చింతపల్లిలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ పుష్పలత

సాక్షి,పాడేరు: మన్యం వీరుడు, గిరిజనుల ఆరాధ్యుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీషు వారి తూటాలకు బలై వందేళ్లు పూర్తయిన తరుణంలో గ్రామ గ్రామాన ఆయన వర్ధంతిని ఆదివారం జరుపుకున్నారు. ఆనాటి బ్రిటీషు సేనల నుంచి అమాయక గిరిజనాన్ని రక్షించేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన తెలుగు బిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరిని స్మరిస్తు వాడవాడలా సభలు, సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని, ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు.అల్లూరి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, నేటి తరానికి ఆయన ఆదర్శమని పలువురు చెప్పారు.అల్లూరి పోరాటస్ఫూర్తితో యువత అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. మన్యం బిడ్డల్లో పోరాట స్ఫూర్తిని నింపిన అల్లూరి ఎన్నటికి చిరస్మరణీయుడని కొనియాడారు.

- పాడేరు ఐటీడీఏ వద్ద జరిగిన కార్యక్రమంలో పాడేరు ఎంపీపీ ఎస్.రత్నకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, డైరెక్టర్ రామసత్యవతి, మాజీ ఎంపీపీ ఎస్.వి.వి.రమణ మూర్తి.సర్పంచ్‌లు గబ్బాడ చిట్టిబాబు, వనుగు బసవన్నదొర, ఎంపీటీసీలు చల్లా చిట్టెమ్మ ,కె.నరసింహమూర్తి, నాయకులు సురేష్‌కుమార్, దశమూర్తి, ఉర్వశిరాణి, నాగేంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: పద్మాపురం గార్డెన్ వద్ద జరిగిన కార్యక్రమంలో గార్డెన్ మేనేజర్ బొంజిబాబు, సీఐటీయూ నేత ఉమామహేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు రామారావు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు నవసూర్య తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కిరసాని శ్యామ సుందరం సేవా ట్రస్టు సంఘం అధ్యక్షుడు కిరసాని రామదాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్ర, సర్పంచ్ బాబూరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జగబందు, సన్యాసిరావు, తిరుపతిరావు, సాధురాం తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల పరిధిలో జరిగిన అల్లూరి వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకట గంగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, సన్యాసిదొర, చిన్నారావు, గిరిజన సంఘం నేతలు ధర్మన్నపడాల్, వార్డు సభ్యులు మణి, నాయకులు లక్ష్మణ్, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ సుభద్ర, పార్టీ యువజన విభాగ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల పరిధిలో పలు గ్రామాల్లో జరిగిన అల్లూరి వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా మంప గ్రామంలో చీరలు పంపిణీ చేశారు. యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, సంఘం ఉపాధ్యక్షుడు పి.వి.సత్యనారాయణ, సర్పంచ్ ఇంగువ త్రినాథ్‌పడాల్, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, నాయకురాలు ఎస్ వరలక్ష్మి , లక్కాకుల బాబ్జీ, ఎం.బూర్గులయ్యా, తునికి చెందిన ఉపాధ్యాయురాలు, సేవకురాలు వాడపల్లి వెంటక రమణమ్మ, నాటక రంగం నటుడు టీవీ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మాధవ్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ఆధ్వర్యంలో కొండగోకిరి నుంచి మంప వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర, మోహన్, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, నేతలు రాజారావు, పరమేశ్, సతీష్, ప్రకాశ్‌రెడ్డి, అప్పలరాజు, రాఘవేంద్ర, ఆర్.చంద్రరావు, స్వప్నకుమారి, రాజు, అర్జునుడు, తదితరులు పాల్గొన్నారు

చింతపల్లిరూరల్: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు రవి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, నాయకుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండల పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో సీఐ వై.రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు, అల్లూరి యువజన సంఘం నాయకులు సత్తిబాబు, రామన శ్రీను, చోడిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి మహేష్, యువసేన తదితర సంఘాల నాయకులు కళ్యాణ్‌దొర, మస్తాన్‌బాషా, హనుమంతురావు, అనిల్‌కుమార్, శివ, స్వామి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన అల్లూరి వర్ధంతి కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, ఎస్ఐ గోపీ నరేంద్రప్రసాద్, కో–ఆప్షన్ సభ్యుడు అడపా కామేష్, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, రవి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని ఎర్రంపేటలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ , సురేష్, నాగార్జున, సుబ్బారావు, శ్యామల, తమ్మయ్య, సుందరయ్య, అమల తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘం, సీపీఎం నాయకులు ప్రదీప్, సత్యనారాయణ, చినబాబు, సత్తిబాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సాదాల బున్నమ్మ , మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్(బాబి), వనవాసి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ గొర్లె అనుదీప్ కుమార్, యూత్ నాయకులు గొర్లె కరుణకర్, పల్లాల సూర్య నారాయణ రెడ్డి, పినిహస్, లైబ్రేరియన్ రమేష్, ఉపాధ్యాయుడు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



జి.మాడుగులలో అల్లూరికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ వెంకటగంగరాజు తదితరులు



కొయ్యూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు



రేఖపల్లిలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు



గంగవరంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబి తదితరులు



చినరెల్లంగిపాడులో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

నేడు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన

గూడెంకొత్తవీధి: మండలంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సోమవారం పర్యటిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ ఆదివారం తెలిపారు. లక్కవరపేట సచివాలయం పరిధిలోని సురవరం, కొత్తవలస, లక్కవరపేట, బోయపాలెం, కొత్తపాలెం, కొడిసింగి గ్రామాల్లో జరిగే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

కొయ్యూరు: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 5,8,9 తరగతుల ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 191 మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించామన్నారు. పదిలో మంచి ఫలితాలు రావడంతో ఎక్కువ మంది తల్లి దండ్రులు వారి పిల్లలను ఇక్కడ జాయిన్ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

అధికారుల దృష్టికి నిర్వాసితుల సమస్యలు

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతామని మానవ హక్కుల వాచ్ రాష్ట్ర అధ్యక్షుడు బాలు అక్కిస అన్నారు. ఆదివారం ఇందుకూరు–1 పునరావాస కాలనీలో మానవ హక్కుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన పోలవరం నిర్వాసితుల సదస్సు నిర్వహించారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజికి అర్హత పొందని వారు గిరిజనులు ఎస్టీ కమిషన్ దృష్టికి, దళితులు ఎస్సీ కమిషన్ దృష్టికి, మిగిలిన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు.

నేటి నుంచి అమ్మవారి జాతర

చింతపల్లి: మండలంలోని లోతుగెడ్డ జంక్షన్‌లో సోమవారం నుంచి బుధవారం వరకు ఈశ్వరమ్మ తల్లి జాతర నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొవాలని కోరారు.

21న విశాఖలో ఆదివాసీ సదస్సు

రంపచోడవరం: విశాఖలో మే 21న నిర్వహించనున్న అఖిలభారత ఆదివాసీ సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు జె.సత్తిబాబు, పి.వెంకట్ నాయుడు కోరారు. మండల కేంద్రంలోని ఆదివారం జరిగిన వారపు సంతలో ఆదివాసీ సదస్సుపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు మాట్లాడుతూ ఆదివాసీల రక్షణ, పర్యావరణ జీవావరణాల పరిరక్షణ కోసం ఈనెల 21న విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సదస్సుకు గిరిజనులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బాధితులను ఆదుకోవాలి

గంగవరం: గంగవరం ప్రధాన రహదారిపై చేపడుతున్న నేషనల్ హైవే విస్తరణ పనుల కారణంగా ఉపాధి కోల్పోయే స్థితికి చేరుకున్నామని చిరువ్యాపారులు, దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఆర్అండ్‌బీ, పట్టా భూముల్లో షాపులు, గృహాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని వారు కోరారు. రహదరి విస్తరణ కొలతను తగ్గించేలా అధికారులు చర్యలు చేపట్టాలని విన్నవించారు.

ఉత్తమ ఫలితాలపై హర్షం

సాక్షి,పాడేరు: ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపై అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ 35 మంది విద్యార్థులకు 31మంది ఉత్తీర్ణులయ్యారు. ముగ్గురు ఫెయిల్ కాగా, పరీక్షల సమయంలోనే ఓ విద్యార్థి గైర్హాజరయ్యారు. ఉత్తీర్ణులైన వారిలో ఫస్ట్ డివిజన్‌లో 26మంది, సెకండ్ క్లాస్‌లో ఐదుగురు పాస్ అయ్యారు. ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు, హెచ్ఎం గుమ్మా పుష్పజోషఫ్‌లను ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్‌లు అభినందించారు.

శ్రమదానంతో రహదారికి మరమ్మతులు

- కోతకు గురైన రోడ్డు
- ఆరు గ్రామాల ప్రజలకు అవస్థలు
- గోతులు పూడ్చిన ఆటో డ్రైవర్లు, స్థానికులు
- తొలగిన కష్టాలు
- ఆనందంలో గిరిజనులు



రహదారిపై గోతులు పూడుస్తున్న ఆటో డ్రైవర్లు

అరకులోయ రూరల్: మండలంలో కొత్తభల్లుగూడ పంచాయతీ గన్నెల జంక్షన్ నుంచి కొర్రగూడ, సూకురుగూడ, బూరుగులపూట్టు, చాపరాయివలస గ్రామలకు వెళ్లే రహదారి గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కోతకు గురైంది. ఆదివారం సుంకరమెట్ట వారపు సంత కావడంతో ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆటోడ్రైవర్లు, స్థానికులు శ్రమదానంతో గోతులు పూడ్చి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో వాహనాలు యథాథిగా రాకపోకలు సాగాయి. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు స్థానికులు, వాహనచోదకులు అభినందించారు. ఆటో డ్రైవర్లు శ్రీను, ప్రసాద్, వంతల చిన్న, దీసరి చిన్నరావు, స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా మోదమాంబ పండగ

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక పూజలు



మోదమాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో మోదమాంబ అమ్మవారి పండగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం నుంచి వివిధ కూడళ్లలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

కొత్తూరులో వైభవంగా రామాలయం ప్రతిష్ట

దేవరాపల్లి: బోయిలకింతాడ పంచాయతీ శివారు కొత్తూరులో కోదండరామ స్వామి సహిత సీతారాముల ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొని సీతారాముల వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ బూరె బాబూరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తదితరులు సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కొత్తూరు గ్రామ పెద్దలు, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సత్తమ్మతల్లి జాతర



ఘటాలతో ఊరేగింపులో భక్తులు



ప్రత్యేకాలంకరణలో సత్తమ్మతల్లి అమ్మవారు

ఎస్.రాయవరం: గుర్రాజుపేట గ్రామంలో ఆదివారం శ్రీ సత్తమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులు వేకువ జాము నుంచి గ్రామ ముఖద్వారం వద్ద ఉన్న ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కుల చెల్లించుకున్నారు. ఆచార సంప్రదాయాలతో అమ్మవారికి కలశ సారె సమర్పించారు. చీరసారె, పసుపు కుంకుమలు సమర్పించడంలో పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అన్నసమారాధన జరిపారు. జాతరలో గుర్రాజుపేట ,కొరుప్రోలు, గుడివాడ, లక్ష్మీపతి రాజుపేట, పెదఉప్పలం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

మునగపాక: మునగపాక నుంచి వాడ్రాపల్లికి వెళ్లే మార్గంలోని సత్తెమ్మతల్లి పండగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. వేసవికాలం కావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ తగు చర్యలు తీసుకుంది. ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తంపరమూల రైతు సంఘ అధ్యక్షుడు కాండ్రేగుల మణికంఠ, రైతులు కాండ్రేగుల లక్ష్మణరావు, మోహన్,గోవింద కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీట్ పరీక్ష



పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో ఆదివారం నీట్ ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 11 గంటలకే జిల్లా నలుమూలల నుంచి శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల వద్దకు నీట్ ఎగ్జామ్ రాయడానికి విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నీట్ ఎగ్జామ్ జరిగింది. సీఐ పి.అప్పలరాజు ఆధ్వర్యంలో ఇద్దరు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పాలిసెట్ మోడల్ పరీక్షకు స్పందన

మునగపాక: స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన పాలిసెట్ మోడల్ పరీక్షకు విశేష స్పందన లభించింది. స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షకు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు మూర్తి, దుర్గా ప్రసాద్ బహుమతులు అందజేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

కె.కోటపాడు: పిండ్రంగి గ్రామంలో నూతన పైడితల్లమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాన్ని నిర్వహించారు. గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.